క్లుప్తంగా

విరాళం



లింగాలఘణపురం: బండ్లగూడేనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి నెల్లుట్లలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించే బీరప్ప గుడికి శనివారం రూ.51వేల విరాళం అందజేశారు. మల్లారెడ్డిని హైదరాబాద్‌లో బీరప్ప గుడి నిర్మాణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువడంతో విరాళం అందించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



వస్తువుల వారంటీ పత్రాలను అందిస్తున్న సరిత

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు సరిత, విజయ్‌లు అన్నారు. శనివారం ఆలింపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్, ల్యాప్‌టాప్‌ను వారు బహూకరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందన్నారు. కరస్పాండెంట్ అనిత, చందన్, సురేష్, కృష్ణవేణి, దేవి, మంజుల, స్రవంతి, ఐలమ్మ, ప్రమీల, మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయ భవనం నిర్మించాలి



మాట్లాడుతున్న మణికుమార్

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ కోరారు. శనివారం ఆయన గ్రంథాలయాన్ని సందర్శించి మాట్లాడారు. పట్టణంలో 1952లో నిర్మించిన గ్రంథాలయం ఎంతోమంది విద్యార్థులకు అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం మూతపడటం శోచనీయమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని నూతన భవనం నిర్మించాలన్నారు. వంగ భీమ్ రాజ్, ఇల్లందుల ప్రవీణ్ కుమార్, పండుగ నరేష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ అనుబంధ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఇన్‌చార్జ్ స్పెషల్ ఆఫీసర్ గంధమాల హేమలత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత గల మహిళా అభ్యర్థులు ఈ నెల 7వ తేది సాయంత్రం ,4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఖిలాషాపూర్ కస్తూర్బాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ గంధమాల హేమలత తెలిపారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు..

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నారమల్ల గీత తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన వారు ఈనెల 7వ తేదీన పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నైట్‌వాచ్ ఉమెన్ పోస్టుకు..

లింగాలఘణపురం: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నైట్‌వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉందని కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ శనివారం తెలిపారు. లింగాలఘణపురం మండలానికి సంబంధించి పదో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు మాత్రమే అర్హులని, నెలకు రూ.9,750ల వేతనం ఇవ్వబడునని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రెండు ఉద్యోగాలకు..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిన ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రత్యేకాధికారి సుకన్య తెలిపారు. అసిస్టెంటు కుక్, స్వీపర్ కమ్ స్కావేంజర్ ఉద్యోగానికి మండలానికి చెందిన మహిళలు మాత్రమే పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 7వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు కస్తూర్బా హాస్టల్‌లో చదువు, ఆధార్ కార్డులు జతపరిచి దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందినగంపల బాలవ్వ మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబ సభ్యులను సామాజిక సేవా కర్త కోడూరి శివకుమార్‌గౌడ్ శనివారం పరామర్శించి రూ. 5వేల సాయం అందించారు. అంజయ్య, బాలయ్య, ఎల్లయ్య ఉన్నారు.

చినుకుపడితే చిత్తడే..

- అధ్వానంగా సంగడి తండా–మచ్చుపహాడ్ రోడ్డు
- సైకిల్ సాగదు.. అడుగు పడదు



గుంతలు పడ్డ సంగడి తండా–మచ్చుపహాడ్ రోడ్డు



బురదమయమైన రోడ్డు

నర్మెట: చినుకు పడితే చిత్తడే.. అడుగు వేస్తే జారుడే.. సైకిల్ సాగదూ.. నడక నరక యాతనే.. ఇదీ సంగడితండా–మచ్చుపహాడ్ రోడ్డు పరిస్థితి. మండల కేంద్రానికి రావాలన్నా, మచ్చుపహాడ్ వెళ్లాలన్నా తండా వాసుల పరిస్థితి దయనీయం. నిత్యావసరాలు, ఎరువులు, విత్తనాలు తెచ్చుకోవాలన్నా, 108 వాహనం రావాలన్నా కనీసం ద్విచక్రవాహనం కూడా వెళ్లలేని పరిస్థితి. తండాలను గ్రామ పంచాయతీలు చేస్తే అభివృద్ధికి నోచుకుంటాయని ఆశపడిన గిరిజనుల ఆశలు కనీస మౌలిక వసతులకు నోచుకోలేక పోతున్నామని పలువురు తండావాసులు వాపోతున్నారు. కిలో మీటర్నర రోడ్డును మరమ్మతు చేస్తే తమకు రవాణా సులువుగా ఉంటుందని, అధికారుఉ, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి తమ గోడును అర్థం చేసుకోవాలని వారు కోరుతన్నారు.

సారూ జర సూడండి మా రోడ్డు..



సారూ.. జర సూడండి మారోడ్డు.. మా బాదలు. చినుకులు పడితే రోడ్డెక్కాలంటేనే భయంగా ఉంది. ఎటూ వెళ్లాలన్నా బురద.. జారుడే. బండి, సైకిల్ మీద వెళ్లాలన్నా ఇబ్బందే. రోడ్డుకు మరమ్మతు చేయించండి.

– నూనావత్ వెంకట రాజు

నాయకులను, అధికారులనూ కోరాం...



ఎన్నోసార్లు అధికారులు, నాయకులకూ మాగోడు వినిపించాం. రోడ్డు పోస్తే బాదలు కొంత తీరుతాయి. వాహనాలు వస్తాయి. ఇప్పటికైనా దయచూడండి.

– బానోత్ మంగతియా

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

కొడకండ్ల: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలో సీట్లు పొందారు. జిల్లాలో 49 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించగా కొడకండ్ల మండలానికి చెందిన విద్యార్థులు 15 మంది సీట్లు సాధించడంతో జిల్లాలోనే కొడకండ్ల మండలం అగ్రస్థానంలో నిల్చింది. మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలకు చెందిన మోక్షజ, వైష్ణవి, ఇందు, కృతిక, శ్రీజ, హారిక, నాగవైష్ణవి, వందనగీతం, మోడల్‌స్కూల్‌కు చెందిన స్పందన, సాయికీర్తి, జశ్వంత్, నర్సింహ, పవన్‌లు, కొడకండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన గులాం సాధిక్, ఏడునూతుల ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీజార్‌రెడ్డిలు ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో ఆదర్శంగా నిల్చిన కొడకండ్ల మండలం ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలోనూ అగ్రస్థానంలో నిలువడం పట్ల ఇన్‌చార్జీ ఎంఈఓ గ్రేస్‌కేజీయారాణి హర్షం వ్యక్తం చేశారు.

పలు మండలాలకు చెందిన విద్యార్థులు..

జఫర్‌గఢ్/బచ్చన్నపేట/చిల్పూరు/దేవరుప్పుల/లింగాలఘణపురం: జఫర్‌గఢ్ మండలంలోని కూనూర్, జఫర్‌గఢ్ మోడల్‌స్కూల్, హిమ్మత్‌నగర్, తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థినులు ఎస్ఎస్‌సీలో ఉత్తమ ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నైతిక, స్నేహ, మనస్విని, హిమ్మత్‌నగర్ పాఠశాలకు చెందిన ఎర్ర అర్చన, జఫర్‌గఢ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జబీన్ ఫాతిమా, హిమ్మత్‌నగర్ పాఠశాల విద్యార్థిని గొలుసుల అభిజ్ఞశ్రీ,, తమ్మడపల్లి (జి) పాఠశాలకు చెందిన చిలువేరు మౌనశ్రీ,, సముద్రాల తేజస్విని ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం తెలిపారు. కాగా, ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. అలాగే బచ్చన్నపేట మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన బొలుగుల వైష్ణవి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ భారతి దేవి తెలిపారు. చిల్పూరు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నాగశ్రీ చందన ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు హైస్కూల్‌కు చెందిన గడ్డం కేజీయా(అప్పిరెడ్డిపల్లె), పెద్దమడూరు హైస్కూల్‌కు చెందిన వరికుప్పల హన్సిక ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా, ఎంఈఓతోపాటు హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. లింగాలఘణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. నెల్లుట్లకు చెందిన నర్సింగ రిషిత, ఉప్పల కుసుమాంజలి, రాచకొండ పూజ ముగ్గురు ఒకే గ్రామానికి చెందిన వారికే సీట్లు రావడం పట్ల విద్యార్థుల పట్టుదలను ఎంఈఓ విష్ణుమూర్తి, ప్రిన్సిపాల్ సునిత, ఏఏపీసీ చైర్మన్ పద్మలు అభినందించారు.

ఓటరు నమోదు చేపట్టాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకన్న

- స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న

చిల్పూరు: బీఎల్ఓలు ఇంటింటా తిరిగి ఓటరు లిస్టులో నమోదు కాని ఓటర్లను చేర్పించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఓటరు నమోదుపై బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో డీటీ చెల్కపల్లి సదానందం, ఆర్ఐ తూలూరి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వయోజనులకు ఓటు హక్కు కల్పించాలి

దేవరుప్పుల: ఊరూరా వయోజనులకు విధిగా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆడెపు అండాలు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ స్థాయి కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాయబ్ తహసీల్దార్ వినయ్ కుమార్, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్లు ఆర్.క్రాంతికుమార్, జి.ప్రణయ్, ఆర్ఐ రాజు, బీఎల్ఓ సూపవైజర్లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరుజాబితా సవరణ చేయాలి

కొడకండ్ల: ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి ఓటర్ జాబితా సవరణను బీఎల్ఓలు పకడ్బందీగా చేయాలని తహసీల్దార్ కోల చంద్రమోహన్ కోరారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బీఎల్ఓలకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. ట్రెయినర్లు అందె సుధాకర్, పసునూరి ఉమేష్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ప్రమాదకర చెట్టు తొలగింపు



చెట్టును తొలగింపజేస్తున్న పోలీసులు

సాక్షి ఎఫెక్ట్..

కొడకండ్ల: రామవరం గ్రామ బస్ షెల్టర్ పక్కనే ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్టుపై శనివారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. కూలేందుకు సిద్ధంగా ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్టును పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్న కథనానికి స్థానిక ఎస్సై చింత రాజు వెంటనే స్పందించి దగ్గరుండి చెట్టును తొలగింపజేశారు. ప్రమాదకరమైన చెట్టుపై కథనం వచ్చిన వెంటనే ఎస్సై స్పందించి సమస్యను పరిష్కరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మా భూములు ఇప్పించండి..

రఘునాథపల్లి: తాతల కాలం నాటి తమ భూమిని అక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకుని.. మా భూములు ఇప్పించాలని మండలంలోని గిద్దబండ తండాకు చెందిన బానోత్ ప్రతాప్‌సింగ్, భిక్షపతినాయక్, గంగాలు శనివారం తహసీల్దార్ ఫణికిషోర్, ఎస్సై దూదిమెట్ల నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. గిద్దబండతండాలో మా దయాదులకు 3 ఎకరాల భూమి ఉందని, అందులో కులదేవత సీతలాభవాని, ఎల్లమ్మతల్లి, దుర్గమ్మ తల్లి దేవతల కోసం పట్టా చేసుకోకుండా అలాగే ఉంచామన్నారు. తండాకు చెందిన ఓ వ్యక్తి, తన అల్లుడు కలిసి నాలుగేళ్లుగా మా భూమిని అక్రమించారని పేర్కొన్నారు. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయకుండా వారసులమైన తమకు ఆ భూములు చెందేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైభవంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలను ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో పీఠాధిపతి పుల్లూరి అనీల్ వేదమంత్రాల మధ్య ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

ఆర్డీఓ గోపీరామ్

బచ్చన్నపేట: భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనగామ ఆర్డీఓ గోపీరామ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పకుండా ఇంకుడు గుంతలను తవ్వించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రామానుజాచారి, నయాబ్ తహసీల్దార్ శంకర్, ఎంఆర్ఐలు వంశీకృష్ణ, మున్వర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న ఆర్డీఓ గోపీరామ్

వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

రఘునాథపల్లి: వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టాలని ఏపీఎం సారయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని నవభారతి మండల సమైఖ్య ఆవరణలో ఆయన సిబ్బందితో కలిసి నాలుగు ఇంకుడు గుంతలు నిర్మించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామైఖ్య సంఘాలు, వీఓఏలు సామూహికంగా గ్రామ సంఘాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఆయన సూచించారు. సంపత్, ఎల్లస్వామి, రీనావతి, భాగ్యలక్ష్మి, సరోజన ఉన్నారు.



ఇంకుడు గుంత వద్ద ఐకేపీ అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

స్టేషన్‌ఘన్‌పూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రస్తుత వర్షాకాలంలో విరివిగా మొక్కలు నాటాలని పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, డీసీసీబీ స్టేషన్‌ఘన్‌పూర్ బ్రాంచి మేనేజర్ మహబూబి అన్నారు. అంతర్జాతీయ సహకార వేడుకల్లో భాగంగా స్థానిక సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. వాతావరణ కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్లను పెంచడమే మార్గమన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ విశ్వనాథ్‌సందీప్, పీఏసీఎస్ సీఈఓ మగ్దుంఅలీ, బ్యాంకు ఉద్యోగులు స్వప్న, లావణ్య, వెంకటరమణ, ఆంజనేయులు, పీఏసీఎస్ సిబ్బంది మతిన్‌అలీ, రాజు, రాంప్రసాద్, సృజన పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న అధికారులు

‘ఉపాధి’తో రైతులకు నికర ఆదాయం



మాట్లాడుతున్న ఎంపీడీఓ అరవింద్ చౌదరి

నర్మెట: ఉపాధి హామీతో రైతులు నికర ఆదాయంతో పాటు సుస్థిర ఆస్తులను పొందవచ్చని ఎంపీడీఓ బోడపాటి అరవింద్ చౌదరి, ఏపీఓ బిరుకూరి రమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు, టీఏలు, ఎఫ్‌లకు ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలలో 2025–26కు గాను 65 ఎకరాలలో 36 మంది రైతులు ఉద్యానవన (మామిడి 20, జామ 5, కొబ్బరి 28, మునగ 8, జామాయిల్ 11 ఎకరాలలో) పంటలు సాగుచేసారని తెలిపారు. జిల్లాలో నర్మెట మండలం ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యదర్శులు శ్రీధర్, వంశి, నరేష్, సుజాత, టీఏలు కృష్ణ, బాబు, ఎఫ్ఏలు రమేష్, ఎల్లయ్య, బిక్కు, రఘు, ఆంజనేయులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ డిమాండ్ చేశారు. శనివారం 5 వార్డులో ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో పౌర సమస్యల అధ్యయన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు యాత్రలు చేపట్టి 11వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నాను చేపడుతామన్నారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పందిల్ల కళ్యాణి, బూడిది ప్రశాంత్, పట్టణ నాయకులు ధరావత్ మహేందర్, ఎండీ మైబెల్లి సుగుణ, మబ్బు రేణుక పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

పరామర్శ

రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో శస్త్ర చికిత్స పొంది హైదరాబాద్ మొయినాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ మహిళా కోఆర్డినేటర్ మడ్లపల్లి సునీతరాధాకృష్ణ, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్‌నాయక్, వారాల రమేష్, శాగ నాగరాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, హరినాయక్, విజయ, రాధ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

వార కల్యాణం

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వార కల్యాణం నిర్వహించారు. భక్తులకు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో కడిపికొండకు చెందిన నర్రా సురేందర్–విజయలక్ష్మి, మల్లయ్య–కృష్ణవేణిలు అన్న ప్రసాద వితరణ చేశారు.

సన్మానం

నర్మెట: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎండి. మొహసిన్ ముజీతాబను మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. భూ భారతి ద్వారా రైతులు సమస్యలను పరిష్కరించుకునేలా నాయకలు అవగాహన కల్పించాలని, తన పరిధిలోని సమస్యలను స్థానిక కార్యలయంలో పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

జనగామ రూరల్/బచ్చన్నపేట: బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా నియామకమైన ఎన్.రాంచందర్ రావును హైదరాబాద్‌లో శనివారం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని, ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డిని కలిశారు. బచ్చన్నపేట మండల అధ్యక్షుడు బంగారు మహేశ్ కూడా రామచంద్రరావును కలిసి సత్కరించారు.

అభినందనీయం

చిల్పూరు: రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డుల బారికేడ్లను అందించిన దాతల సహకారం అభినందనీయమని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. చిన్నపెండ్యాల గ్రామంలో శనివారం సెయింట్ ఆంథోని పాఠశాల చిన్నపెండ్యాల, కరుణాపురం బ్రాంచికి చెందిన ప్రిన్సిపాల్ వేల్పుల అశోక్ బారికేడ్లను ఎస్సైకి అందజేశారు.

నియామకం

దేవరుప్పుల: సీపీఐ అనుబంధ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కామారెడ్డిగూడేనికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డిని నియమాకం చేసినట్లు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిసాయన్న శనివారం తెలిపారు. ఈ విషయమై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న రైతాంగ సమస్యలపై పార్టీ పిలుపుమేరకు ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపట్టి రైతు సంఘం బలోపేతం కోసం పాటుపడుతామన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లికి చెందిన గుర్రం కుమారస్వామిని నియమించినట్లు బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి శివునిపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. బీఎస్పీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేదిశగా బహుజనులను ఏకం చేస్తూ బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు ప్రవీణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు..ఒకరికి గాయాలు

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఘాట్‌రోడ్డు డివైడర్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. శనివారం హైదారాబాద్‌కు చెందిన భక్తుడు కొంపాక శ్రీనివాస్ దంపతులు సోమేశ్వరస్వామి దర్శనం కోసం గుట్టపైకి ప్రయాణిస్తుండగా ఘాట్ రోడ్డు డివైడర్‌కు కారు ఢీకొట్టింది. కారులోనిబెలూన్లు ఓపెన్ కావడంతో ఒకరు స్వల్ప గాయాలతో బయటడ్డారు.

యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణకు జనగామ భక్తులు

జనగామ: యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో స్వామి నక్షత్రం పురస్కరించుకుని శనివారం జరిగిన గిరి ప్రదక్షిణకు జిల్లా నుంచి వందలాదిగా భక్తులు తరలి వెళ్లారు. తెల్లవారు జాము 4 గంటలకు జిల్లా కేంద్రం నుంచి ర్యాలీగా బయలు దేరారు. గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ ముగించుకుని, మెట్ల మార్గం గుండా కొండ పైకి చేరుకుని ఉచిత బ్రేక్ దర్శనం చేసుకున్నారు. భక్తులు ధర్మపురి శ్రీనివాస్, చింతకింద మల్లేశం, చెంచారపు బుచ్చిరెడ్డి, ప్రసాద్, కరుణాకర్, కిరణ్, ర మేష్, ఉడుగులు నర్సింహులు, అనంతుల ఆంజనేయులు, వేముల శంకర్, నరేష్, శ్రీధర్, ఎల్లేష్, ప్రసాద్, నీల పవన్, గణేష్, జక్కుల వేణుమాధవ్ ఉన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని పడమర కొండపై వెలసిన వేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి కొండ చుట్టూ భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు.

చేయూత



జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్ కస్తూర్బా పాఠశాల పూర్వ విద్యార్థిని ఎండీ షబానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న పాఠశాల పూర్వ ఉపాధ్యాయురాలు మునుకుంట్ల యాదలక్ష్మి తోటి పూర్వ విద్యార్థినులు, పూర్వ ఉపాధ్యాయుల ద్వారా రూ.25 వేలను సేకరించారు. శనివారం ఆ మొత్తాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

‘ఇంటి నిర్మాణం తొలగించాలి’

బచ్చన్నపేట: మండల కేంద్రంలో జనగామ రోడ్డులో అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని గందమల్ల వంశానికి చెందిన వారు ఆ ఇంటి ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గందమల్ల వారికి సంబంధించిన స్థలంలో మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి అక్రమంగా జీపీ అనుమతులు లేకుండా ఇంటిని నిర్మించాడని సంబంధిత అధికారులు ఆ ఇంటిని తొలగించి అతనిపై చర్య తీసుకోవాలని కోరారు. గందమల్ల నరేందర్, పూర్ణచందర్, బాస్కర్, కిష్టయ్య, జంపయ్య, భిక్షపతి, శ్రీను, మహేష్, చందు, నరేష్ పాల్గొన్నారు.

మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

రఘునాథపల్లి: ప్రధాని నరేంద్రమోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని కుర్చపల్లిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయం

స్టేషన్‌ఘన్‌పూర్: రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగుల నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన గంగుల నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని సుధీర్‌రెడ్డి శనివారం పరామర్శించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 2వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్‌లో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్‌లో చికిత్స పొందుతున్న మండలంలోని జిట్టెగూడెం తండా గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణలొద్ది తండాకు చెందిన లకావత్ భిక్షపతి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ నారాయణలొద్ది తండాలో భిక్షపతి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాటికొండ, జిట్టెగూడెం మాజీ సర్పంచ్‌లు చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, మాలోతు లలితహనుమంతు, నాయకులతోపాటు తదితరులు ఉన్నారు.